# రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన ముగ్గురిపై కేసు నమోదు, అరెస్టు

మత విద్వేషాలు రెచ్చగొట్టేలా సోషల్ మీడియా లో పూర్తిచేసి న వారిపై కఠిన చర్యలు తప్పవు

ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ లో కేసు టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగ రాజు




2లో




సోమవారం 27-10-2025 | పేజీలు: 16

# కొలిక్కి వచ్చినట్లేనా..?

- తది దశకు డీసీసీ అధ్యక్షుడి నియామక ప్రక్రియ
- ఢిల్లీలో ఏఐసీసీ నేతలతో రాష్ట్ర నాయకుల సమావేశం
- పరిశీలకుల నివేదికపై చర్చ




ఆదిలాబాద్: రాష్ట్రంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల నియామక ప్రక్రియ కొలిక్కి వచ్చినట్టేనా అనే చర్చ పార్టీ వర్గాల్లో సాగుతుంది. ఇటీవల పరిశీలకులు క్షేత్రస్థాయిలో పర్యటించి కార్యకర్తల అభిప్రాయాలు సేకరించారు. ఆ నివేదికను జాతీయ నాయకత్వానికి అందించారు. దీనిపై శనివారం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పాల్గొని ఏఐసీసీ పరిశీలకులతో నివేదికలపై చర్చించారు. మరికొద్ది రోజుల్లో అధ్యక్షుడి పేరు ఖరారవుతుందని పార్టీలో ప్రచారం సాగుతుంది.



2లో

# పత్తి రైతుకు కష్టకాలం

- తేమ శాతాన్ని పరిగణలోకి తీ సుకో కుండా కొనుగోలు చేయా
- రైతు స్వరాజ్య వేదిక జిల్లా అ ధ్యక్షుడు సంగెపు బొర్రన్న



7లో

# పుస్తక పఠనం వల్ల ఆలోచనా శక్తి,జ్ఞానాభివృద్ధిపెరుగుతాయి



# కొలిక్కి వచ్చినట్లేనా..?

ఇటీవల ఏఐసీసీ పరిశీలకుడు కర్నాటకకు చెందిన ఎమ్మెల్యే అజయ్ సింగ్ జిల్లాలో పర్యటించిన విష యం తెలిసిందే. రాష్ట్రానికి చెందిన పీసీసీ ప్రతినిధులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడి ఎంపిక విధానంలో జాతీయ నాయకత్వం సూచించిన విధంగా అభిప్రాయ సేకరణ చేశారు. జిల్లా నుంచి వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఆరుగురు నేతల పేర్లతో కూడిన నివేదికను అందజేశారు. ఢిల్లీలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఈ పేర్లపై రాష్ట్ర నేతలతో ఏఐసీసీ పరిశీలకులు చర్చించారు. ఆయా జిల్లాల్లో ఎలాంటి పరిస్థితులు ఉంటాయి.. ఏ సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇవ్వాలి.. అనే అంశాలను రాష్ట్ర నాయకత్వం జాతీయ నాయకత్వంతో చర్చించారు. జిల్లా నుంచి వివిధ సామాజికవర్గాలకు చెందిన ఆరుగురు నేతల పేర్లు సూచించినప్పటికీ ఉమ్మడి జిల్లాలో ఆయా సామాజికవర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా సమతూకం పాటించాలని పార్టీ భావిస్తోంది. ఓ జిల్లాలో ఓసీకి కేటాయిస్తే, మిగతా జిల్లాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఇతర వర్గాలను పరిగణలోకి తీసుకోనున్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. ఇందులో మహిళా ప్రాతినిధ్యాన్ని కూడా పరిశీలిస్తారని అభిప్రాయ పడుతున్నారు. మొత్తంగా ఢిల్లీలో ఈ ప్రక్రియపై చర్చించి ఆయా జిల్లాల వారీగా పేర్లను ఖరారు చేసి వీలైతే ఈనెల చివరిలోగా లేనిపక్షంలో నవంబర్ మొదటి వారంలో డీసీసీ అధ్యక్షులను ప్రకటిస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో పార్టీ జాతీయ నాయకత్వం దేశ వ్యాప్తంగా ఒకే నియమావళిని అనుసరిస్తుందని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాల్లో ఆ పద్ధతిలోనే అధ్యక్షుల ఎంపిక జరిగిందని చెప్పుకుంటున్నారు. పార్టీలో కనీసం ఐదేళ్ల ప్రాతినిధ్యం ఉన్న వారికే అధ్యక్షుడి హోదా కల్పిస్తున్నారని, ఈ విషయంలో పార్టీ జాతీయ నాయకత్వం సీరియస్‌గా పరిశీలన చేస్తుందని అంటున్నారు. ఒక వేళ ఇదే జరిగితే పార్టీలో అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు చేరిన పలువురు నాయకుల ఆశలపై నీళ్లు చల్లే పరిస్థితి ఉంది.

# చిన్నారులకు చిన్న జీయర్ స్వామి అక్షరాభ్యాసం

**ఖానాపూర్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ) :** సంస్కృతి సాంప్రదాయ ఆధ్యాత్మిక వేత్త శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన సందర్భంగా చిన్నారులకు చిన్న జీయర్ స్వామి అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు స్వామివారి సమక్షంలో తమ పిల్లలకు అక్షరాభ్యాసం కావించి మంగళ శాసనాలు తీసుకున్నారు స్వామి వారితో పాటు పలువురు వేద పండితులు ఆలయ నిర్వాహకులు వద్దిపర్తి వెంకట రమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు





# ఆర్ఎస్ఎస్ పథ సంచలన్ కా ర్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 26,( ప్రజా జ్యోతి):** రాష్ట్రీయ స్వయం సేవ సంఘ్ స్థాపించి వందేళ్లు పూర్తి చేసు కున్న సందర్భంగా భైంసా లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ పథ సంచలన్, సార్వజనిపోత్సవం లో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొన్నారు. ఈ కార్య క్రమానికి వచ్చిన ఆర్ఎస్ఎస్ సభ్యులకు స్వాగతం పలికా రు. అదేవిధంగా భైంసా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కా ర్య క్రమాలకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు. ఆర్ ఎస్ ఎస్ దక్షిణ మధ్య సేవా ప్ర ముఖ్ ఎక్కా చంద్రశేఖర్ తో పా టు పలువురు సేవా కార్యక్ర మాల గురించి వివరించారు.





# సంస్కృతి సాంప్రదాయ ఆధ్యాత్మిక మార్గానికి

**దైవ సమానులు చిన్న జీయర్ స్వామి**

**ఎన్ఆర్ఐ జీయర్ భక్తురాలు రూపా రెడ్డి వెల్లడి**

**ఖానాపూర్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి) :** హైందవ సాంప్రదాయ సంస్కృతి ఆధ్యాత్మిక చింతనకు భగవత్ స్వరూపులుగా శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి నిలువుటద్దమని ఎన్నారై రూప రెడ్డి అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్లో నూతనంగా నిర్మింపబడిన శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆమె ఆదివారం విచ్చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న జీయర్ స్వామి విదేశీ పర్యటనలో (యూఎస్ఏ )తనను చూసినప్పుడు కదిలే నడిచే దైవ స్వరూపులుగా స్వదేశీ సంస్కృతి సాంప్రదాయాలు కొట్టొచ్చినట్లు కనిపించి స్వామి ప్రసంగంలోని మూలాలు భక్తి మార్గంలోకి తనను కదిలించాయని అన్నారు సంపాదనతో పాటు సాంప్రదాయం దైవారాధన భగవంతుని సృష్టించిన ప్రాణ జీవుల పట్ల ఆదరణతో పాటు మానవాళిలో కష్టసుఖాల్లో పాల్గొనఅన్న తలంపు కలిగిందన్నారు అప్పటినుంచి స్వామివారి భక్తురాలిగా విదేశాల్లోనూ దైవారాధన సాంప్రదాయాన్ని కట్టుబొట్టులను తెలుగువారిలో పెంపొందించి అక్కడ ఆలయలను సందర్శించి భక్తి మార్గంలో నడిచే తనకు సంతృప్తికరమైన జీవితాన్ని అనుభవిస్తున్నామని దీనికి చిన్న జీయర్ స్వామికి ఎంతో రుణపడి ఉన్నామని అన్నారు వారి ఆశీస్సులు యావత్ ప్రపంచం తో పాటు మన దేశ నలుమూలలో గల ప్రజలకు మంగళ శాసనాలుగా మిగలాలని ఈ సందర్భంగా కోరారు రూపా రెడ్డి ప్రసంగం తోటి మహిళ భక్తులను ఈ ప్రాంత వాసులకు వికాస తరంగిణి సభ్యులకు స్పూర్తిదాయకంగా నిలిచింది

# సంగేమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**అదిలాబాద్ టౌన్ అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి ) :** అదిలాబాద్ పట్టణంలో సంగేమ్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనా నుండి ప్రతి ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఆదివారం తో 240 వారాలకు చేరుకుంది. ప్రతీ ఆదివారం ఆదిలాబాద్ పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజల ఆకలి తీర్చే సదుద్దేశ్యంతో సాగుతున్న ఈ మహాయజ్ఞం నిరంతరం కొనసాగుతుందని సంఘం ట్రస్ట్ అధ్యక్షులు సుధీర్ కుమార్ సంగేమ్ తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అమన్ ఫౌండేషన్ అధ్యక్షులు మరియు శక్యం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి,రాష్ట్ర దివ్యాంగుల ఉపాధ్యక్షులు శ్రీ చిలుకూరి మహేందర్ రెడ్డి పాల్గొని పేదలకు స్వయంగా వడ్డించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సుధీర్ కుమార్ సంగేమ్ ను అభినందించి ఇంక మునుముందు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సలీమ్, శుభాష్, రాజయ్య, సింగం, అంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన ముగ్గురిపై కేసు నమోదు, అరెసు

**ఆదిలాబాద్ టౌన్, అక్టోబర్26, (ప్రజా జ్యోతి):** రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన ము గ్గురిపై కేసు నమోదు చేసి అరే స్ట్ చేసినట్లు టూ టౌన్ ఇన్స్పెక్ట ర్ కె నాగరాజు తెలిపారు.మత ద్వేషాలను రెచ్చగొట్టేలా సోష ల్ మీడియాలో పోస్టులు పెట్టి న ముగ్గురు యువకులపై కేసు నమోదు చేసి ఆదివారం మెజి స్ట్రేట్ ముందు హాజరుపర్చిన ట్లు టూటౌన్ సీఐ నాగరాజు తె లిపారు. ఆదిలాబాద్ పట్టణం లోని క్రాంతినగర్‌కు చెందిన లో నె సుమిత్, పజారె పవన్, కాం బ్లే ప్రషిత్‌లు బీమా కోరెగావ్ పాటపై కత్తులతో దాడిచేసే వీ డియోను పోస్టు చేశారు. దీం తో వారిపై కేసు నమోదు చేసి నట్లు పేర్కొన్నారు. ఎవరైన మ తద్వేషాలను రెచ్చగొట్టే, ప్రజల ను భయభ్రాంతులకు గురిచేసే లా మరణాయుధాలతో పోస్టు పెడితే కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. వాట్స ప్ గ్రూపుల్లో పోస్టు చేసిన వారి పై, అడ్మిన్లపై సైతం కేసులు న మోదు చేస్తామని తెలిపారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో పాల్గొనాలి

**సింగరేణి పెన్షన్ దారులకు బిఎంఎస్ నాయకుల విజ్ఞప్తి**

**మంచిర్యాల ,26,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో పాల్గొనాలని , సింగరేణి పెన్షన్ దారులకు సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బి.ఎం.ఎస్ ప్రధాన కార్యదర్శి ఎం రమాకాంత్, గౌరవ సలహాదారు పులి రాజిరెడ్డి లు కోరారు. ప్రతి సంవత్సరం నవంబర్ నెలలో పెన్షన్ పొందుతున్న సింగరేణి మాజీ విశ్రాంత కార్మికులు లైవ్ సర్టిఫికెట్ సమర్పిస్తేనే పెన్షన్ పొందుతారని, దేశంలో దాదాపు నాలుగు కోట్ల 50 లక్షల కార్మికులు ఈ సర్టిఫికెట్లు సమర్పించవలసి ఉంటుందని, చదువు లేని కార్మికులు సరియైన సమయంలో సరైన పద్ధతిలో ఈ సర్టిఫికెట్ ను సమర్పించని కారణంగా పెన్షన్ పొందలేకుండా పోతున్నారని కేంద్ర ప్రభుత్వ పరశీలనలో తేలినట్లు వారు తెలిపారు. పెన్షన్ పొందుతున్న కార్మికులందరికీ ప్రతి నెల పెన్షన్ లభించడం కోసం కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా సుమారు 2000 కేంద్రాలను ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ తీసుకుంటున్నదని, ఇందులో భాగంగా సింగరేణిలో కూడా నవంబర్ 3 నుంచి నవంబర్ 28 వరకు ఏరియా లవారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు . ఈ స్పెషల్ డ్రైవ్ సీఎంపిఎఫ్ ,గోదావరిఖని రీజినల్ కమిషనర్ హరిపచౌరి ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందన్నారు. రామగుండం ఒకటవ డివిజన్లో నవంబరు 3, 4 తేదీల్లో, అలాగే రామగుండం రెండవ డివిజన్లో నవంబర్ 6, 7 తేదీల్లో, నవంబరు మూడవ డివిజన్లో నవంబర్ 10, 11 తేదీల్లో, హైదరాబాదు అలాగే శ్రీరాంపూర్ ఏరియాలలో నవంబర్ 12, 13 తేదీల్లో మందమరిలో నవంబర్ 17 ,18 తేదీల్లో బెల్లంపల్లిలో నవంబర్ 19, 20 తేదీల్లో, భూపాలపల్లి లో నవంబరు 24, 25 తేదీల్లో, పకీలపల్లిలో నవంబర్ 26 అలాగే గోదావరిఖని సీఏం పీఎఫ్ కార్యాలయంలో నవంబర్ 3 నుంచి అదే నెల 28 వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తారని వివరించారు. పెన్షన్ తీసుకుంటున్న రిటైర్డ్ కార్మికులు ఈ తేదీలలో ఎక్కడైనా ఈ సదుపాయాన్ని వినియోగించు కోవచ్చని, డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ సెల్ ఫోన్ లో పొందడం ఎలా అనే విషయాలను కూడా తెలియపరుస్తారని, ముందు ముందు పెన్షన్ ఎవరు, ఎవరి సహాయం లేకుండా తనకు తానే డీఎల్సి తీసుకునే వీలుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని కార్యకర్తలకు కూడా పిలుపునిచ్చారు. ఈ లైవ్ సర్టిఫికెట్ పొందడానికి వారి పిపిఓ కాగితము, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్ , అలాగే మొబైల్ ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు.

**మెడికల్ కార్డు రెన్యూవల్ ను కూడా**

డిజిటల్ లైవ్ సర్టిఫికెట్తో మెడికల్ కార్డు రెన్యూవల్ ఉంది కనుక దానిని కూడా రెన్యువల్ చేయాలని సింగరేణి అధికారులకు బిఎంఎస్ యూనియన్ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాజీ విశ్రాంతి కార్మికులు డిజిటల్ లైవ్ సర్టిఫికెట్ ఒకసారి, మెడికల్ కార్డు రెన్యూవల్ మరొకసారి రెండు వేరు వేరు గా రెన్యువల్ చేయడం కష్టమవుతుందని కావున మెడికల్ కార్డు రెన్యువల్ను కూడా చేయాలని వారు సింగరేణి యాజ మాన్యానికి, సింగరేణి సంబంధిత అధికారులకు మరోసారి విజ్ఞప్తి చేశారు.

# సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశం






**మంచిర్యాల ,26,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** సింగరేణి రిటైర్డ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షిక సమావేశాన్ని ఆదివారం హైదరాబాద్లో నిర్వహించారు. సీఎంపిఫ్ ప్రాంతీయ కొత్తగూడెం కమిషనర్ వంశీధర్ , అసిస్టెంట్ కమిషనర్ పి.చిరంజీవి ఈ సమావేశానికి హాజరై ప్రసంగించారు.వారిద్దరూ ఇద్దరూ చాలా అంశాలపై హైలైట్ చేసి తెలిపారు . భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు పెన్షనర్లకు డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ గురించి అవగాహన కల్పించడానికి, ప్రచారం చేయడానికి సీఎంపిఎఫ్ సంస్థ స్పెషల్ ప్రోగ్రాం ద్వారా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ అధికారులతో ప్రాంతీయ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ సింగరేణి మేనేజ్మెంట్తో ఒప్పందం కుదుర్చుకుని కోల్ బెల్ట్ ప్రాంతాలలో, హైదరాబాద్లో కూడా శిబిరాలను కలిగి ఉండటానికి ఒక కార్యక్రమాన్ని రూపొందించారన్నారు . "డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్" లను క్రియేట్ చేసే విధానాన్ని సభ్యులకు వివరంగా వివరించారు. స్వీయ పెన్షన్ లేదా వితంతు పెన్షన్ను కొనసాగించడానికి వారు జీవన్ ప్రమాణ్ యాప్ లేదా ఉమాంగ్ యాప్ను ఉపయోగించి లైఫ్ సర్టిఫికేట్ను రూపొందించవచ్చని కూడా అన్నారు . డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు, సవరించిన రివైజెడ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలు మరియు వితంతు పెన్షన్ క్లెయిమ్ల పరిష్కారంపై సమావేశం లో సభ్యులు లేవనెత్తిన సందేహాలకు రీజినల్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ లు సమాధానం ఇచారు . పదవీ విరమణ చేసిన ఉద్యోగుల ఫిర్యాదులను ఎప్పుడైనా పరిష్కరిస్తామని ,ఫోన్ ద్వారా లేదా వ్యక్తిగతంగా వారిని సంప్రదించాలని సూచించారు. అధ్యక్షుడు పి వాసుదేవరావు అధ్యక్షతన జరిగిన ఈ వార్షిక జనరల్ బాడీ సమావేశం లో ప్రధాన కార్యదర్శి జెవి దత్తాత్రేయులు , ఇతర ఆఫీస్ బేరర్లు , దాదాపు 200 మంది మాజీ అధికారులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భాగా సమావేశానికి హాజరైన సభ్యులందరూ సంతోషం వ్యక్తం చేశారు. పలు విషయాలు ,సూచనలు చేసిన సీఎంపిఎఫ్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.



# రవీంద్రనగర్ నుండి బూరెపల్లి,వరకు బస్సు సౌకర్యం కల్పించండి.

**రైతు రామన్న, గ్రామస్తులు..**

**చింతలమానేపల్లి:అక్టోబర్ 26,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని బాబాపూర్ రైతు రామన్న, లంబాడి హెటీ గ్రామస్తులు మాట్లాడుతూ రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు గత సంవత్సరాలనుండి బస్సు సౌకర్యం అధికారులు కల్పించారు.గత నెలనుండి బస్సును బంద చేయడం వల్ల నానా ఇబ్బందులు పడుతున్నామని, బాబాపూర్, నందికొండ్, లంబాడి హెటీ, గువ్వగూడెం, జాజుల గూడెం, కార్ రెబ్బేన, రెన్వెళ్ళి, బూరెపల్లి ప్రజలు తెలిపారు. బస్సు సౌకర్యం ఉన్న కానీ ఇట్టి బస్సు ను గంగాపూర్, కోర్సిని మార్చినారు. అందువల్ల నిత్యావసర వస్తువులు, విద్యార్థులు పాఠశాలలకు, కాలేజికి వెళ్లాలన్న, ప్రయాణించాలన్న ఇబ్బందులు తప్పడం లేదని. ఆటో లు అధిక చార్జీల భారం అవుతుందని, మాకు గత సంవత్సరము బస్సు సౌకర్యం లేనందున సమస్యను, అధికారులకు విన్నవించగాసానుకూలంగా స్పందించి మాకు డిపో మేనేజర్ మాకు గత సంవత్సరము కల్పించారాని, ఇప్పుడు అదే బస్సు ను రూట్ మార్చినందున పలు గ్రామాల ప్రజలకు ఇబ్బందులు పడుతున్నమని రవీంద్రనగర్ నుండి బూరెపల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలని వేడుకొంటున్నాము సంబంధిత అధికారులు స్పందించి మాకు బస్సు సౌకర్యం కల్పించి ఆదు కోవాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.ఇట్టి విషయం పై చింతల మానేపల్లి మండలం, ప్రజాజ్యోతి రిపోర్టర్, కుమ్మరి లింగయ్య, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాబస్ డిపో మేనేజర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా గతంలో రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు సౌకర్యం కల్పించామని,ఇప్పుడు కోర్సీ ని నుండి గంగాపూర్ మార్చమని అన్నారు. సందర్భాన్ని బట్టి పరిశీలన చెసి 10గ్రామాల ప్రజల ప్రయాణికులకు ఇబ్బందులు కలుగకుండా ప్రయత్నం చేస్తామన్నారు.ఏది ఏమైనా ప్రజల కు రవీంద్ర నగర్ నుండి బూరెపల్లి వరకు బస్సు సౌకర్యం కల్పించి, ఇబ్బందులు తొలగించి ఆదుకోవాలని, పలు గ్రామాల ప్రజలు వేడుకొంటున్నారు..

# బీజేపీ పార్టీలో చేరికలు

**మంచిర్యాల ,26,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ సమక్షంలో ఆదివారం మంచిర్యాల జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం కాసిపేట మండలం నుంచి పలువురు యువకులు బీజేపీ పార్టీలో చేరారు . ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి వారు కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనకు ఆకర్షితులై దేశ ప్రయోజనాల కోసం మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పార్టీలో అనేక మంది చేరుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గెలిచేది బీజేపీ పార్టీ మాత్రమే అని అన్నారు.



# క్రమశిక్షణను పాటిస్తూ లాటరీ ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయడానికి సహకరించాలి

**జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధశాఖ అధికారి నందగోపాల్**




**మంచిర్యాల ,26,అక్టోబర్ ,(ప్రజాజ్యోతి ):** మంచిర్యాల జిల్లాలో ఏ- 4 దుకాణాల మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఏ- 4 దుకాణాల ఎంపిక కోసం నేడు(27 న ) ఉదయం 11 గంటలకు జరిగే ప్రకటించబడిన లాటరీ వేదిక వద్ద క్రమశిక్షణను పాటిస్తూ లాటరీ ప్రక్రియను సమర్ధవంతంగా పూర్తి చేయడానికి సహకరించాలి జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ కోరారు .అసౌకర్యాన్ని నివారించడానికి దరఖాస్తుదారులు ఉదయం 9 గంటలలోపు వేదికకు చేరుకోవాలని, దయచేసి "రిసిప్ట్ కం ఎంట్రీ పాస్" అసలు ప్రతి మరియు చెల్లుబాటు అయ్యే గుర్తింపు రుజువును వెంట తీసుకురావాలని అలాగే మొబైల్ ఫోన్‌లను హాల్‌లోకి అనుమతించరని తెలిపారు . ఎంపికైన దరఖాస్తుదారులు అదే నేడు గానీ/ మరుసటి రోజు గానీ షాప్ ఎక్సైజ్ పన్ను (ఆర్ఎస్ఇటి) మొదటి వాయిదాను చెల్లించాలని, డిపిఇఓ నుంఛి షాప్ కేటాయింపు కు నిర్ధారణ లేఖను తీసుకోవాలని జిల్లా ఆబ్కారీ, మధ్య నిషేధశాఖ అధికారి నందగోపాల్ తెలిపారు .

# హిందూ సమాజ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. . .

**తాండూర్ శాఖ ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవ కార్యక్రమం**

**తాండూర్ అక్టోబర్ 26( ప్రజాజ్యోతి):** హిందూ సమాజ పరిరక్షణకుప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రధాన వక్తలు పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మంచిర్యాల జిల్లా తాండూర్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కవాతు నిర్వహించారు. భారీ కవాతు లోస్వయంసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కిష్టంపెట్ విద్యాభారతి హైస్కూల్ నుంచి ప్రారంభమైన కవాతు ఇరువైపుల నుంచి వచ్చిన కార్యకర్తలు మండల కేంద్రంలోని ఐబీ చౌరస్తా శివాజీ చౌక్ వద్ద ఏకమై, అక్కడి నుంచి ప్రధాన విధుల గుండా జాతీయ రహదారి మీదుగా కొనసాగింది. ఈ కవాతులో భరతమాత, డాక్టర్ జీ, గురూజీ చిత్రపటాలతో పాటు భగవధ్వజంతో ఊరే దారి పొడవునా స్థానికులు, మహిళలు భగవాధ్వజంపై పూలు చల్లుతూ మంగళ హారతి పట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు, గణవేషధారి, స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వక్తలు మాట్లాడుతూ.. హిందూ సమాజాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గ్రామగ్రామాన స్వయం సేవక్ సంఘ్ విస్తారించాలని, దేశాభివృద్ధే లక్ష్యంగా పాటుపడాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ ప్రజలలో దేశభక్తి పెంపొందిస్తూ సంఘటితంగా ఉండడానికి, స్ఫూర్తిని నింపుతూ కవాతు నిర్వహించిందన్నారు.



# కుల దురాహంకార హత్యలను ప్రతి యువత ఖండించాలి.

**బాధిత కుటుంబానికి న్యాయం చెయ్యాలి**

**కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాలుగా నిర్వహించబోతున్న ధర్నా**

**డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడిసెల కార్తీక్**

**వాంకిడి,అక్టోబర్ 26(ప్రజాజ్యోతి ):** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా దహేగాం మండలం గేర్రె గ్రామంలో నిండు గర్భిణి అని చూడకుండా హత్య కవించబడిన తలండి శ్రావణి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతూనే ఉంటామని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటికి కులం మతం పేరుతో హత్యలు చేయడం అమానవీయ చర్యగా పేర్కొన్నారు. నిండు గర్భిణి రేపు డెలివరీ తేదీ ఉన్నా కూడా కక్షపూరితంగా పథకం ప్రకారం హత్య చేయడం దుర్మార్గంగా పేర్కొన్నారు. హత్య చేసి ఇప్పటికి వారం గడుస్తున్న ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికార యంత్రాంగం కూడా అక్కడ ఆ కుటుంబాన్ని పరామర్శించలేదు. సత్తయ్య కుటుంబం శ్రావణి దారుణంగా అతి కిరాతకంగా హత్య చేసి శ్రావణి తో పాటు కడుపులో ఉన్న బిడ్డను కూడా చంపినటువంటి పరిస్థితి నిండు రెండు ప్రాణాలను తీసింది. కానీ ఇప్పటివరకు పోలీసులు కేసులు వేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీన్ని బట్టి అర్థమవుతుంది. అందుకోసం రెబ్బెన మండలం రాంపూర్ గ్రామంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది. ముఖ్యంగా సత్తయ్య కుటుంబం మొత్తం కూడా శ్రావని పైన హత్య




చేశారో ఆమెను చంపారో ఆ మొత్తం కుటుంబ కూడా యావత్ జీవ కారాగార శిక్ష పడేవిధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలా బాధిత కుటుంబానికి ఒక ఇందిరమ్మ ఇల్లు, ప్రభుత్వ ఉద్యోగం, ఎక్స్గ్రేషియా 25 లక్షలు ఇచ్చేయ్ బాయ్ రా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నాము జిల్లాలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు అధికారులు ఆ కుటుంబాన్ని పరామర్శించారని చెప్పేసి రేపు జిల్లా కలెక్టరేట్ ఎదుట ప్రజాసంఘాలుగా ధర్నా నిర్వహించబోతున్నామని ధర్నాకు యువకులు అధిక సంఖ్యలో రావాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ,) ఉపాధ్యక్షులు చాపిడి పురుషోత్తం,దుర్గం నిఖిల్, సహాయ కార్యదర్శి ఆత్మకూరి సతీష్ పాల్గొన్నారు. రేపు జిల్లా కలెక్టర్ వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టబోయే ధర్నాను యువత అధిక సంఖ్యలో రావాలని కోరుచున్నాము.

# సహ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు**

**హాజరైన రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కమలాకర్, జిల్లా కార్యదర్శి వంగరి ప్రవీణ్**

**కాగజ్ నగర్ రూరల్: అక్టోబర్26 (ప్రజా జ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 మండల సమావేశాన్ని నిర్వహించగా తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కొండగుర్ల కమలాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సభ్యులకు తెలిపారు. సహ చట్టం విషయంలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సామాన్య మానవుని చేతిలో బ్రహ్మాస్త్రం గా ఉన్న సహ చట్టాన్ని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ప్రభుత్వ అధికారుల సమన్వయంతో సహ చట్ట బలోపేతానికి నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులకు, ప్రజలకు వారధిగా ఉంటూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్లాలన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సంస్థ బలోపేతానికి కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అనంతరం కాగజ్ నగర్ నూతన



మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూతన నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు మాదాసు నాగేష్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కస్తూరి అఖిలేష్ మరియు నూతన మండల కమిటీ అధ్యక్షుడు కడారి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సముద్రాల దామోదర్ కోశాధికారి మద్దెల సురేష్ ఉపాధ్యక్షుడు పోలోజి సంతోష్ సహాయ కార్యదర్శి దుర్గం సంతోష్ ప్రచార కార్యదర్శి చిందాలియ ఆకాష్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందించారు. అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు అందరిని రాష్ట్ర మరియు జిల్లా నాయకులు కలిసి శాలువతో సన్మానించి అభినందించారు.

# కె.కె.ఓ.సి.పి.ని సందర్శించిన డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు..

**మందమర్రి, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియాలోని కె.కె.ఓ.సి ప్రాజెక్టును సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి కె.వెంకటేశ్వర్లు ఆదివారం సందర్శించారు. ప్రాజెక్టు స్థితిగతుల పై వివరాలు తెలుసుకుని అనంతరం వ్యూయ్ పాయింట్ నుండి మైనింగ్ కార్యకలాపాలను పరిశీలించారు. ఓ.బి వెలికితీత పనులు వెంటనే ప్రారంభించాలనీ ఆఫ్ లోడింగ్ ఎక్స్ ప్రెస్ వే ప్రతినిధులకు సూచనలు చేశారు. ఈ సందర్భనలో ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, ఇన్ ఛార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, సేఫ్టీ ఆఫీసర్ ఎన్. పైడయ్య, ఎక్స్ ప్రెస్ వే ప్రతినిధులు పాల్గొన్నారు.




## అనుమతి లేకుండా అటవీ ప్రాంతంలో ప్రవేశించి గుప్త నిధుల కోసం తవ్వకాలు

**8 మందిని రిమాండ్ తరలిం చిన ఇన్చార్జి ఎఫ్ఆర్ ప్రవీణ్ కుమార్**



**సిర్పూర్ (టి) అక్టోబర్ 26, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని లక్ష్మీపూర్ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో అనుమతి లేకుండా ప్రవేశించి గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపిన 8 మంది పట్టుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిర్పూర్(టి) ఇంచార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఇన్చార్జి ఎఫ్ఆర్ఓ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్(టి) మండలం హీరాపూర్ కి చెందిన నన్న రాజేష్(రాజు) గతంలో ఓ కేసులో జైలుకు వెళ్లగా కౌటాల మండలం గుండాయిపేట కు చెందిన రామ్టెంకి రాహుల్ అనే వ్యక్తి పరిచ యమయ్యాడు. అటవీ ప్రాంతంలో గుప్త నిధులు ఉన్నాయని జైలు నుండి విడుదల అయ్యాక నీకు చూపిస్తానని రాహుల్ తో నన్న రాజేష్ చెప్పడం జరిగిందని అన్నారు. రాజేష్ జైలు నుండి విడుదలయ్యాక లక్ష్మీపూర్ శివారు అటవీ ప్రాంతంలో ఓ చోట తవ్వి, అందులోని రాళ్ళకు బంగా రం రంగు పెయింట్ పూసి కొన్ని ఫోటోలు మరియు వీడియోలు తీసి రామ్టెంకి రాహుల్ కి పంపిం చడం జరిగిందని అన్నారు. నిజమేనని నమ్మిన రాహుల్ ఈ నెల 20న గుండాయిపేట గ్రామా నికి చెందిన పాల్ రవి, దుర్గం మారుతి, గొంగ్లే కిషోర్, చల్లూర్కార్ సాజన్, రామ్టెంకి సునీల్ మరియు కనికి గ్రామానికి చెందిన దుర్గం రాజారాం లతో కలిసి గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపడానికి అటవీప్రాంతానికి వెళ్లగా అటవీ అధికారులకు పట్టుపడ్డారని అనుమతి లేకుండా ఎందుకు ప్రవేశించారని, తవ్వకాలు ఎందు కు జరిపారని ప్రశ్నించిన అటవీ శాఖ అధికారులు వీరిని అదుపు లో తీసుకొని ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా వీరిపై దర్యాప్తు ప్రారంభించి కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఇంచార్జ్ ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఏళ్ల తరబడి నివాసముంటున్న ఆదివాసుల గ్రామాలపై అటవీ శాఖ ఆంక్షలు



**పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించకుండా అడ్డు కుంటున్న ఫారెస్ట్ అధికారులు**

**సిర్పూర్(టి) నియోజకవర్గ నాయకులు రావి శ్రీనివాస్**

**సిర్పూర్ (టి) అక్టోబర్ 26, ప్రజా జ్యోతి న్యూస్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని మేడి పల్లి, లింబుగూడ గ్రామాలు ఎన్నో ఏళ్లుగా ఏర్పడి గత 40 సంవత్స రాలుగా నివసిస్తున్న ఆదివాసి గిరిజనులు లింబుగూడ, మేడిపెల్లి గ్రామములో దాదాపు 260 ఇండ్లు ఉన్న గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద సెలెక్ట్ చేశారు. జిల్లా అధికా రులు ఆ గ్రామాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాల్లో భాగంగా ఇంది రమ్మ ఇండ్ల మంజూరి ప్రోసిడింగ్ ఉత్తర్వులను కూడా జిల్లా అధికా రులు అందించడం జరిగిందని సిర్పూర్ (టి) నాయకులు రావి శ్రీనివాస్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసినప్పటికీ ఫారెస్ట్ అధికారులు అంశాలు విధిస్తూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మా ణాన్ని అడ్డుకుంటున్నారని అన్నారు, అప్పటినుండి ఇప్పటి వరకు నిరుపేద గిరిజన లబ్ధిదారు లకు ఫారెస్ట్ అధికారులు అడ్డు పడడంతో గ్రామస్తులకు, అధికా రులకు మధ్య వివాదం జరుగు తున్నాయని గ్రామస్తులు తమ సమస్యను రావి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా వారు మాట్లాడు తూ! నాపై సస్పెన్షన్ వేటు వేసిన మంత్రులు ఈరోజు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మేడిపల్లి, నిరుపేద ఆదివాసి గిరిజనుల కు మంజూ రైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని అడ్డుకుంటున్న ఫారెస్ట్ అధికారుల సమస్యపై ఎందుకు మౌనంగా ఉన్నారని రావి శ్రీనివాస్ ప్రశ్నిం చారు. మంత్రి పదవిలో ఉన్న గ్రామస్తుల ఫారెస్ట్ అధికారుల మధ్య ఉన్న వివాదాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి ఆ గ్రామాల్ల లబ్ధి దారులైన ఆదివాసి గిరిజను లకు ఇందిరమ్మ కట్టుకోవడానికి వీలు కల్పించాలని కోరారు. జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు ఇందిరమ్మ ఇండ్ల ఆదివాసి లబ్ధిదారులకు అండగా ఉండి సమస్యను పరి ష్కరించి వారిని ఆదుకోవాలని అన్నారు. లేనియెడల గిరిజన లబ్ధిదారులతో కలిసి ఆందోళ నాలు ముమ్మరం చేస్తామని అన్నారు. గ్రామస్తులతో కలిసి సెక్రెటరీ వద్ద ధర్నాకు పూను కుంటామని అన్నారు. లబ్ధి దారులైన ఆదివాసుల కోసం ఎంతటి పోరాటంకైనా సిద్ధంగా ఉన్నానని నాయకులు రవి శ్రీని వాస్ అన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామల మాజీ సర్పంచులు, మం డల నాయకులు చౌదరి తిరుపతి, శంకర్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.



## నేడు చింతల మానేపల్లి లో పశు వులకు గాలి కుంటవ్యాధి టీకాలు,. వెటర్నరీ డాక్టర్... కోట, కేశవ్....

**చింతలమానేపల్లి:అక్టోబర్ 26,(ప్రజాజ్యోతి:)** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా చింతలమనేపల్లి రైతు లందరు పశువులకు గాలి కుంటూ వ్యాధి సోకాకుండా ఆరోగ్యాంగా ఉండుటకు నేడు 2025అక్టోబర్ 27న ఉదయం 7:30 గంటలకి చింతలమనెపల్లి గ్రామంలో పశువులకు ఆవులు, ఎడ్లు, గేదలకి (4నెలలు పై వాటికి) ఉచిత గాలి కుంటు టీకాలు వేయబడును, ఇట్టి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకోగలరని వెటర్నరీ డాక్టర్ కోట, కేశవ్ఒక ప్రకటనలోతెలిపారు. ఈ క్రింది మొబైల్ నంబర్ 8498853315ను సంప్రదించ గలరు....

## గూడెంలో భక్తుల సందడి

**-భారీగాతరలి వచ్చిన భక్తులు**



**దండేపల్లి, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ అన్నవరంగ ప్రసిద్ధి చెందిన గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక మాసం ఆదివారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చారు. ఆదివారం సెలవు దినం, పంచమితిథి కావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సుమారు 363 మంది దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతన్ని ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు దీప దానాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.





# దేవుడు లేనిదే జీవుడు లేడు మాధవ సేవగా సర్వ ప్రాణి సేవ చేద్దాం





- జీయర్ స్వామీజీ వెల్లడి ఘన స్వాగతం
- శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కరకల ములచే
- ఖానాపూర్ లో శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయ ప్రతిష్ట
- జై శ్రీమన్నారాయణనామ స్మరణతో మారుమోగిన ప్రాంగణం

**ఖానాపూర్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ):** సృష్టికర్త దేవుడు లేనిదే జీవుడు లేడని మాధవ సేవగా సర్వప్రాణి సేవ చేసి తరించాలని శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని విద్యానగర్ లో గల శ్రీ గోదా శ్రీకృష్ణ దేవాలయ ప్రతిష్ట కార్యక్రమానికి ఆదివారం విచ్చేశారు ఈ సందర్భంగా స్వామివారిని స్థానిక ఎన్టీఆర్ చౌక్ నుండి ఆలయ ప్రాంగణం వరకు ఖానాపూర్ నిర్మల్ మామడ పోన్కల్ వికాస తరంగిణి భక్తులు ఘనంగా మేళ తాళాలతో శ్రీమన్నారాయణ నామస్మరణతో స్వాగతించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో జరిగిన హెూమాలను సందర్శించి స్వామివారి కర కమలములచే గోదా శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్టను చేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంట్లో దీపం పెట్టి పూజలు నిర్వహిస్తే ఆ కుటుంబంలో దీప కాంతి వలె శాంతి సౌభాగ్యాలు కలిగినట్లే దేవాలయాలు నిర్మించి అందులో వాళ్లకు ఇష్టమైన ఆయా దేవత విగ్రహాలను దీపారాధన చేసి పూజిస్తే ఆ గ్రామాలకు పట్టణాలకు ప్రజల శాంతి సౌభాగ్యాలకు ఆ దేవాలయం నిలయంగా మారుతుందని సూచించారు మనిషికున్న చెడు అహం బావా మార్గాలన మలిచే శక్తి దైవభక్తి ఆధ్యాత్మిక చింతనకే ఉందని తెలిపారు ఆలయాలు నిర్మించడం సంతోషకరమని వద్దిపర్తి వెంకటరమణ సంకల్పాన్ని రూప రెడ్డి అనిత రెడ్డి రూపంలో ఆలయ నిర్మాణ సహకారాలు అందించి సఫలం చేశారని చిన్న జీయర్ స్వామి అన్నారు దినచర్యలో గాలి నీరు అగ్ని శ్వాస నిలుపుకోవడానికి ఎంత అవసరమో ఆ శ్వాసలో భగవత్ ఆరాధన ఎంత ఉంటే అంత ఆనందం తృప్తి జీవితానికి మిగిలిన మిగులుతుంది అన్న జ్ఞానాన్ని మనిషి తెలుసుకోవాలన్నారు ఎంత సంపాదించినా ఎంత చేసినా చివరికి మిగిలేది మంచి జ్ఞాపకాలేనని అన్నారు శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయంలొ సంవత్సరాంతం నిత్య పూజ జరపాలని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని పునీతులు కావాలన్నారు ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ప్రాంత ప్రముఖులు పైడిపల్లి రవీందర్రావు కల్వకుంట్ల నారాయణ మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం హిందూ ఉత్సవ సమితి వ్యవస్థాపకులు అల్లాడి వెంకటేశ్వర్లు అధ్యక్షులు మంత్రరాజ్యం సురేష్ కొత్తపల్లి సురేష్ కుమార్ గంగారావు బిసి రాజన్న డాక్టర్ రాము మంత్రరాజ్యం దేవేందర్ వేలాదిమంది చిన్న జీయర్ స్వామి భక్తులు తో పాటు వేద పండితులు వికాస్ అత్తారింటికి సభ్యులు డాక్టర్ దాస్యం విజయ్ కుమార్ కొందుకూరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కల నెరవేర్చిన చిన్న జీయర్ స్వామి

**సొంత ఇంటి స్థలంలో శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయ నిర్మాణంతో**

**జన్మ ధన్యం వద్దిపర్తి వెంకటరమణాచార్య**

**ఖానాపూర్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** గత దశాబ్దాలుగా శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి కరకమలములచే శ్రీ గోదా శ్రీకృష్ణ ఆలయాన్ని ప్రతిష్టించాలన్న కల ఆయన ఆశీస్సులతో నెరవేరి తన జన్మ ధన్యమైందని ఖానాపూర్ నివాసులు వికాస తరంగణి సభ్యులు అక్కకొండా లక్ష్మీనరసింహస్వామి అనువంశిక అర్చకులు వద్దిపర్తి వెంకటరమణాచారి అన్నారు ఆదివారం చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో తన సొంత ఇంటిలో గల శ్రీ వాణి విద్యానికేతన్ పాఠశాలను మూసివేసిన అనంతరం ఎలాగైనా ఈ ప్రాంగణం దేవాలయ ప్రాంగణం కావాలని కోరుకున్న నన్నారు దీనికి మొదటి నుంచి చిన్న జీయర్ స్వామి వెన్నంటి ఉంటూ ఆయన పర్యవేక్షణలో నిర్మించిన ఇప్పటి జగిత్యాల జిల్లా మల్లాపూర్ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానంలో అర్చకులుగా చాలా కాలం పని చేసి ధనుర్మాస వ్రతంలో వెంకటేశ్వర శరణాగతి దీక్షలు స్వామివారి ఆదేశాలతో తీసుకొని ప్రతిరోజు ఉదయం సాయంకాలం విష్ణు సహస్రనామ పఠనం చేస్తూ అంచలంచెలుగా వికాస తరంగిణి నడిపమన్నారు ఆలయ నిర్మించేందుకు ఆర్థిక సహకారాలను కీర్తిశేషులు కడెం నారాయణరెడ్డి సంతతి అయిన రూపా రెడ్డి అనిత రెడ్డి గార్ల సహకారంతో నిర్మించిన ఆలయానికి స్వామి రావాలి ఆలయ కల నెరవేరాలి అన్న సంకల్పబలం నేడు తీరిందని ఆనందం వ్యక్తం చేశారు నేటి రోజు నుంచి 41 రోజుల వరకు





స్వామివారిచే ప్రతిష్ట కాబడిన ఈ ఆలయంలో ప్రతిరోజు సాయంత్రం ఏడు గంటలకు విష్ణు సహస్రనామ పారాయణము ఉంటుందని దీనికి భక్తులంతా పాల్గొని గోదా రంగనాథుల కృష్ణుల కృపకు పాత్రులు కావాలని కోరారు



# నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి):** బాలసదనము భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ, ఆశ్రయం కొరకు ప్రభుత్వం 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య అంచనా నిధులతో బాలసదనము భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు బెజ్జూర్ లో పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం .. ఎస్సై సర్తాజ్ పాషా....

**చింతలమానేపల్లి:అక్టోబర్ 26,(ప్రజాజ్యోతి):** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నుండి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎస్సై సర్తాజ్ పాషా తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సాయంకాలం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున యువకులు, వ్యాపారులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఎస్ఐ కోరారు.


## అనారోగ్యంతో మృతి చెందిన డోంగ్రిఅరుణ్ డిగ్రీ కాలేజీ పూర్వ స్నేహితులు వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం కల్పిస్తూ

**సిర్పూర్ (టి) అక్టోబర్ 26, ప్రజా జ్యోతి న్యూస్::**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలోని జై భీమ్ నగర్ కు చెందిన డోంగ్రి అరుణ్ అనారోగ్యంతో గత నెల 17వ తేదీన స్వర్గస్తులైన విషయా న్ని తెలుసుకున్న డోంగ్రి అరుణ్ డిగ్రీ పూర్వ స్నేహితులు వారి ఇం టికి చేరుకొని వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. మా స్నేహితుడు డోంగ్రి అరుణ్ మృతి చెందడం జీర్ణించుకోలేదని మా యొక్క స్నేహితుడు అరుణ్ కోల్పోవడం బాధాకరమని వారు లేని లోటును జీర్ణించుకోలేని స్వ ర్గస్తులై డోంగ్రే అరుణ్ ఇక మా మధ్య లేనప్పటికీ మా మదిలో ఎప్పటికీ శాశ్వతంగా నిలిచి ఉం టారని.వారి కుటుంబాన్ని ప్రగాఢ సానుభూతి తెలిపారు,ధైర్యంగా ఉండాలని మేము మీకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. డోంగ్రి అరుణ్ పూర్వ స్నేహితులైన విజయ్,హబీబ్, శ్రవణ్,గుణవం తు,శ్రీనివాస్,మల్లేష్, లింగమూర్తి, కుమారస్వామి,మల్లేష్, వారి భార్య పిల్లలకు ఓదార్చి ధైర్యం కల్పించారు.అనంతరం 25 కేజీల బియ్యం బస్తా తో పాటు,15 వేల రూపాయల ఆర్థిక సాయం అందిం చారు. వారు మాట్లాడుతూ! దాత లు ముందుకు వచ్చి అనారోగ్యం తో మృతి చెందిన డోంగ్రే అరుణ్ కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.





## మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి



**సారంగాపూర్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** మండలని చించోలి గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా విడిసి సభ్యులు ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కాల్వ నరేష్, తక్కల రమణ రెడ్డి, రాంశంకర్ రెడ్డి, గంగారెడ్డి, సాహెబ్ రావ్, గంగాధర్, వెంకటేష్, జమాల్, మైస శేఖర్, కార్తీక్, ముత్యం, లక్ష్మణ్, గంగాధర్, లింగారెడ్డి, విడిసి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ది

## క్రికెట్ విజేతలకు బహుమతి అందజేసిన చేసిన ఎమ్మెల్యే

**సారంగాపూర్ అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి):** సారంగాపూర్ మండలం జాం గ్రామంలో సారంగాపూర్ ప్రీమియర్ లీగ్ విజేతలను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి బహుమతి ప్రధానం చేశారు. మొదటి విజేత రాంసింగ్ తండా, రన్నరప్ గా స్వర్ణ, గ్రామ జట్లకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం సమీపంలో గల దుర్గా దేవి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చంద్రప్రకాష్ గౌడ్, తక్కల రమణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కరిపే విలాస్, మండల అధ్యక్షులు నరేష్, నాయకులు రాంశంకర్ రెడ్డి, గంగారెడ్డి, సాహెబ్ రావ్, మండల ఉపాధ్యక్షులు తిరుమల చారి, చెన్న రాజేశ్వర్, రాజలింగం, లింగారెడ్డి తో పాటు మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పత్తి రైతుకు కష్టకాలం.

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 26, (ప్రజా జ్యోతి):** అధిక వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని రైతు కష్ట కాలంలో దృష్టిలో పెట్టుకొ ని తేమ శాతాన్ని పరిగణలోకి తీసుకోకుండా పత్తి కొనుగోలు చేయాలని రైతు స్వరాజ్య వేది క జిల్లా అధ్యక్షుడు సంగెపు బొ రన్న డిమాండ్ చేశారు. ఆది వారం ఇంద్రవెల్లి మండలం లో ని గౌరపూర్ గ్రామంలో సాగు చేస్తున్న పత్తి రైతుల దీనస్థితి, వర్షంతో దెబ్బ తింటున్న పంట లు, రాలుతున్న పూత, కుళ్ళి పోతున్న కాయలు వల్ల, పంట దిగుబడి పూర్తి గా తగ్గే అవకాశాలు ఉండడం, రైతులు ఆం దోళన చెందుతున్న దృశ్యాలు కోకొల్లాలుగా కనిపిస్తుందని రై తు స్వరాజ్య వేదిక జిల్లా అధ్య క్షుడు సంగెపు బొర్రన్న పేర్కొ న్నారు. గత కొన్ని రోజులగా ఎ డతెరిపి లేకుండా పడిన వాన లు పత్తి రైతులను నిండా ముం చుతున్న సందర్భం కనిపిస్తుం దని అన్నారు. దసరా పండుగ కి ముందు తొలివిడుత పత్తి పంట చేతికందే వేళ చేనులలో ఆకు పచ్చదనంతో కనిపిస్తున్న పూత రాలిపోతుండగా కాయ లేమొ రాలేపోతున్న పరిస్థితి ఉందని అన్నారు. గత ఆగస్టు, సెప్టెంబర్ నెలలో కురిసిన వ ర్షాలకి పత్తి పంట దెబ్బతినడం తో పాటు దిగుబడుల పై ప్రభా వం చూపుతుందని, రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇప్పటికే నాలుగైదు సార్లు పు రుగుల మందు పిచికారీ చేసి న, మరొక పక్క యూరియా కొ రత కారణంగా రైతులకు దొర కలేని పరిస్థితి, ఉండేనని, అం తే కాకుండా ప్రస్తుతానికి ఒక ఎ క రాకి దాదాపుగా 20 వేల రూపాయల నుండి 25 వేల రూ పాయల వరకు పెట్టుబడులు అయ్యాయని. పురుగు,దోమ, తెగుళ్ళకి మందులు అధికంగా



స్ప్రే కూడా చేశారని అన్నారు. ప్రస్తుతానికి ఒక ఎకరాకి 4 లే దా 5 క్వింటాల్లా వరకు పంట దిగుబడి వచ్చే పరిస్థితి కని పించడం లేదని రైతుల ద్వారా తీసుకున్న సమాచారం. ఆది లాబాద్ జిల్లాలో నల్లరేగడి భూ ములుండడం ద్వారా మొదటి సారి తీసిన పత్తికి తేమ శాతం అధికంగా ఉండడంతో, సీసీఐ అధికారులు రైతులు తీసు కొ చ్చిన పత్తని తేమ పేరిట నిబం ధనలను పరిగణలోకి తీసుకో కుండా కొనుగోలు చేపోయట్టా లని ఆయన అన్నారు.మరొక పక్క కేంద్ర ప్రభుత్వం తీసుకో చ్చిన కపాస్ – కిసాన్ యాప్ ని తీసుకొని రావడంతో రైతు లకి అవగాహనా లేకపోవడం, మారుమూల గ్రామీణ ప్రాంతం లో ఉన్నటువంటి రైతులకి స్మా ర్ట్ మొబైల్ లేకపోవడం, సిగ్నల్స్ లేకపోవడం, వయస్సు పై బడినవారు, అనారోగ్యం పాలై న వారి పరిస్థితి ఎలా ఉంటుం దో వ్యవసాయ శాఖ వారి ఆ ధ్వర్యంలో గ్రామ గ్రామాన అవ గాహనా సదస్సులు నిర్వహిం చడ లేదని ఆయన అన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకున్న తరు వాత ఒక వారం రోజులే ఉండ డంతో రైతుల పరిస్థితి అగమ్య గొచరంగా కనిపిస్తుందని అయ న అన్నారు. ఇందులో రైతులు దేవరావు,సంజీవ్, సంతోష్, భీంరావు, సుంగేష్, సైన్ రావ్, రాజు పాల్గొన్నా రు.

# పుస్తక పఠనం వల్ల ఆలోచనా శక్తి,జ్ఞానాభివృద్ధిపెరుగుతాయి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 26, (ప్రజా జ్యోతి):** పుస్తకాలు చదవడం ద్వారా ఆలోచనాశక్తి, జ్ఞానాభివృద్ధి పెరుగుతాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ఆదివారం స్థానిక గాంధీ పార్క్‌లో నిర్వ హించిన "పుస్తకపఠనంచేద్దాం" కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన కలెక్టర్, పుస్తక ప ఠనం కార్యక్రమాన్ని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పుస్తకాలు మ నలో ఆలోచనలను పెంచుతా యని, అవి మన జ్ఞానాన్ని విస్త రింపజేస్తాయన్నారు. చదివిన పుస్తకాల్లో నచ్చిన అంశాలను చర్చించడం ద్వారా ప్రజల్లో, వి ద్యార్థుల్లో పఠనపట్ల ఆసక్తి పె రుగుతుందన్నారు. సమయం దొరికినప్పుడల్లా ఒక మంచి పుస్తకాన్ని చదవడం అలవా టు చేసుకోవాలని సూచిస్తూ, "పుస్తకాలలోని మంచి విష యాలను నేర్చుకొని ఆచరణ లో పెట్టడం ద్వారా సమాజాని కి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని చెప్పారు. గ్రంథాల యాల్లో ఎన్నో విలువైన పుస్త కాలు అందుబాటులో ఉన్నా యని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంలో కలెక్టర్, స్థానిక పార్కులో పిల్లల లైబ్రరీ ఏర్పా టుకు నా వంతు కృషి చేస్తాన ని తెలిపారు.ఈ కార్యక్రమంలో




తెలంగాణ సారస్వత పరిషత్ గౌరవ సభ్యుడు, సాహితీవేత్త సామల రాజవర్ధన్‌ను జిల్లా కలెక్టర్ సన్మానించారు. అం తకుముందు పలువురు పాఠ కులు కలెక్టర్‌కు పుస్తకాలను బహూకరించారు.అనంతరం, క్రీడా పాఠశాల విద్యార్థులకు యూనిఫార్మ్‌లను కలెక్టర్ అంద జేశారు.ఈ కార్యక్రమంలో డివై ఎస్ఓ జక్కుల శ్రీనివాస్, డిసి ఈ బి సెక్రటరీ గణేందర్, అశో క్, రవీందర్ రెడ్డి, జిల్లాలోని క వులు, కళాకారులు, సాహితీ వేత్తలు, రచయితలు, ఉపా ధ్యాయులు, విద్యార్థులు తది తరులు పాల్గొన్నారు.





# 127 వ మన్ కీ బాత్ లో కొ మురం భీం ప్రస్తావన చేసిన మోదీ

బజార్ హత్నూర్, అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ): భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఉదయం 11:30 గంటలకు మన్ కి బాత్ కార్య క్రమంలో ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఆసిఫాబాద్ కొండలలో వెలసిన కొమురం భీం ప్రస్తావ న చేశారు. నిరంకుశ నిజాం ఎ దిరించిన సహసవీరుని గొప్ప తనం కొనియాడారు. గిరిజన ఆరాధ్యదైవంఅతను అని ఆ యన పూజనీయుడని పేర్కొ న్నారు. ఈ మన్ కి బాత్ కార్యక్రమం ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ ఆదిలాబాద్ లోని సినియర్ నాయకులు బండ్ల వెంకటస్వామిఇంట్లో ప్రధాని నరేంద్ర మోడీ127 మన్ కి బాట్ కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. ఈ సందర్భంగా మోడీ గిరిజనుల ఆరాధ్య దైవం కుమరం భీమ్ ను ప్రస్తా వించడంఅభినంద నీయమని అన్నారు.ఈ కార్యక్రమ



మంలో బిజెపి నాయకులు కనపర్తి చంద్రకాంత్,జి.వి ర మణ, బొండ్ల వెంకటస్వామి, భీమ్పూర్ బిజెపి మండల అధ్యక్షులు అంకం అశోక్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హైమాస్ట్ లైట్స్ ఇప్పించినందుకు ఎమ్మెల్యేకు చింతకర్ర వాసుల కృతజ్ఞతలు.

బజార్హత్నూర్, అక్టోబర్ 26(ప్రజాజ్యోతి): : బజార్ హత్నూర్ మండలంలోని చింతకర్ర గ్రామంకు హైమాస్ట్ లైట్స్ కావాలని ఆ గ్రామస్తులు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ను కోరగా ఆయన గ్రామప్రజల కోరిక తెర్చి నందున ఆ గ్రామస్తులు ఆదివారం రోజులైట్స్ వెలుగులు చూసిసంతోషం వ్యక్తం చేస్తూఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపారు.





# రూ 5.45 లక్షల ఎల్ ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

కడెం,అక్టోబర్ 26(ప్రజా జ్యోతి): నిర్మల్ జిల్లా కడెం మండలం లోని కొత్త మద్దిపడిగ గ్రామాని కి చెందిన చిప్ప లింగవ్వ, గత కొన్ని రోజులుగా అనారోగ్యం తో బాధపడుతుండ డంతో వైద్యం నిమిత్తం అయిదు లక్ష ల నలభై వేల రూపాయల ఎల్ ఓసి చెక్కుని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బాధితులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ పేదలను అన్ని రకాలు గా ఆదుకోవడానికి ప్రజా ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉం టుందని అన్నారు.

**పీఎం మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన బిజెపి శ్రేణులు తదితరులు.**

బజార్ హత్నూర్, అక్టోబర్ 26(ప్రజా జ్యోతి): బజార్ హత్నూర్ మండల బిజెపి కార్యకర్తలు నాయకులు ఆదివారం రోజు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మన్ కి బాత్ కార్యక్రమం డీడీ సప్తగిరి ఛానల్ లో 11:30 గంటలకు ప్రసారం అయిన మేరకు బిజెపి కార్యకర్తలు, నాయకులు వారి బూత్లలో కార్యక్రమాన్ని వీక్షించి సంబంధిత ఫొటోస్ నీ సరల్ యాప్లలో డౌన్ చేశారు.బిజెపి మండల అధ్యక్షులు పోరెడ్డి శ్రీనివాస్, కొంతమంది కార్యకర్తలు కల్సి దేగామలో ఆయన స్వగృహంలో ప్రోగ్రాం వీక్షించారు.

# తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు

**పలు జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ**

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 26, (ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రజలకు వాతావర ణశాఖ కీలక హెచ్చరికలు జారీ చేసింది. రాగల ఐదు రోజుల పాటు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్ల డించిం ది.ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, రెడ్ అలెర్ట్ జారీ చేసిం ది. ఆదివారం ఆదిలాబాద్, ఆ సిఫాబాద్, నిర్మల్, నిజామాబా ద్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారా బాద్, సంగారెడ్డి, మెదక్, కా మారెడ్డి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసి ఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, కొత్త గూడెం, ఖమ్మం, నల్గొండ, సూ ర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జన గాం, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఆయా జిల్లా లకు ఐఎండి ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. మంగళశారం జయ శంకర్ భూపాలపల్లి, కొత్తగూ డెం, ములుగు, మహబూబా బాద్ జిల్లాల్లో అతిభారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పిం ది. ఉరుములు, మెరుపులు, గంటకు 50 నుంచి 60 కిలోమీ టర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని అంచ నా వేసింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగ ల్, హనుమకొండ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆ దిలాబాద్, నిర్మల్, నిజామాబా ద్, జగిత్యాల, రాజన్న సిరిసి ల్ల, కరీంనగర్, నల్గొండ, సూ ర్యాపేట, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైద రా బాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వ ర్షాలు కురిసే సూచనలు న్నా యని చెప్పింది.




# టి పిసిసి ఉపాధ్యక్షుడికి ఘన స్వాగతం

మావల, అక్టోబర్ 26, (ప్రజా జ్యోతి): టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్లస త్యనారాయణ ఆదివారం ఆది లాబాద్ జిల్లాకేంద్రానికి చేరుకు న్నారు.ఈ సందర్భంగా తెలం గాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్ర ధాన కార్యదర్శి బోరంచు శ్రీకాం త్ రెడ్డి నివాసంలో ఆయనకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సత్యనారాయణ ని శ్రీ కాంత్ రెడ్డి ఆధ్వర్యంలో శాలు వాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మావల మండ ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధ ర్మపురి చంద్రశేఖర్, మాజీ ఎం పీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, కో - ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, రెండ్ల రాజన్న తదితరులు పా ల్గొన్నారు.

# నేడు జిల్లా కేంద్రంలో మద్యం దుకాణాల కేటాయింపు

ఖానాపూర్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ): నిర్మల్ జిల్లా కేంద్రంలో నేడు సోమవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో మద్యం దుకాణాల కేటాయింపు జరగనుంది దీనికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అప్కారి శాఖ అధికారులు మద్యం దుకాణ దారులంతా పాల్గొని లక్కీలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు

# సామాజిక న్యాయం బిఎస్పీ తోనే సాధ్యం

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

**అడ్వకేట్ జగన్ మోహన్, బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు**

ఖానాపూర్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి ): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసి రిజర్వేషన్స్ 42% అమలుచేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా నిర్మల్ అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రంలో జగన్ మోహన్ మాట్లడుతూ... రిజర్వేషన్లు జనాభా ప్రతిపదికన పెంచే ప్రక్రియలో కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు.బిసిల అభివృద్ధిని, సంక్షేమం పట్ల నిర్లక్ష్యం సబబు కాదని అన్నారు. 30 సంవత్సరాల కిందటనే మండల కమిషన్ ఏర్పాటు తర్వాత మండల కమిషన్ అమలు చేయండి లేదా ప్రధానమంత్రి కుర్చీ ఖాళీ చేయండి అని పోరాటం చేసి, అప్పటి పంచాయతీలు ఎన్నికల్లో బీసీలు లేకుంటే ఎలా! అని కాన్షీరాం ప్రశ్నించారని,బీసీల సమస్యే దేశ సమస్య అన్నారని 48 రోజుల పాటు పోరాట పలితంగా వార్డ్ మెంబర్ నుంచి ఎంపిటిసి,జెడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కిందని ఈ సందర్భంగా గుర్తు చేసారు బిఎస్పీ పార్టీ రిజర్వేషన్ల కోసం ఆందోళన కార్యక్రమం హైదరాబాద్ లో ఒకటి నవంబర్ తేదీన ఇందిరా పార్క్ వద్ద కలదని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు, బీసీలంతా ఏకమై బీసీ రిజర్వేషన్లు పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు లక్ష్మీ యాదవ్, కొత్తపల్లి రాజేశ్వర్,జోసప్ గంగారాం,కాటం ప్రభాకర్, మహిళ నాయకులు పూజా, శ్రీనివాస్, శ్రీవిద్య లు పాల్గొన్నారు

